క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో రామకృష్ణ

గార: మండల ఆర్ట్, క్రాఫ్ట్, వ్యాయామ పార్ట్ టైం కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి నక్క రామకృష్ణ ఆవిష్కరించారు. గారలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం



నృత్యంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డు, శాంతినగర్‌కాలనీలో సత్యసాయి నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్యంపై వేసవి శిక్షణా శిబిరం బుధవారం ప్రారంభమైంది. నృత్య దర్శకురాలు ఎస్.పి.కవిత నిర్వహణలో శాస్త్రీయ నృత్యంతో పాటు జానపద, కోలాట నృత్యాలు కూడా నేర్పుతున్నారు. నెల రోజుల పాటు శిక్షణ జరుగుతుందని, వివరాలకు 9951543434 నంబరుకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

రక్తదానం అభినందనీయం



రక్తదానం చేస్తున్న డ్రైవర్లు

శ్రీకాకుళం కల్చరల్: శ్రామికులు రక్తదానం చేయడం హర్షణీయమని, ఉప రవాణా కమిషనర్ ఏ.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ ఆవరణలో శ్రీకాకుళం డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 30 మంది డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, సీఐ అవతారం, పి.వి.గంగాధరరావు, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాడ గణపతి, సహాయ అధ్యక్షుడు పర్ల రాము, ప్రధాన కార్యదర్శి పమ్మిన నరేష్, సహాయ కార్యదర్శి కిల్లి రాము, కోశాధికారి బోనెల శంకరరావు, గౌరవ సలహాదారు కల్లేపల్లి లక్ష్మీపతిరావు, ప్రచార కార్యదర్శి తూతిక హేమంత్ కుమార్, పరిటాల జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన



డెమో పరిశీలిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. రెండో రోజు ఈవీఎంల పనితీరు, వచ్చే సమస్యలు, అనుసరించాల్సిన పద్ధతులపై డెమో నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు తాలత్ పర్వేజ్ ఇబ్బాల్ రొహెలా పర్యవేక్షించారు. మాస్టర్ ట్రైనర్లు సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్వో లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో ముందుగా డెమో పోలింగ్ నిర్వహించి, ఈవీ ప్యాట్ స్లిప్‌లను రాజకీయ పార్టీల ఏజెంట్లకు వివరించాలని సూచించారు. ఎటువంటి సమస్య వచ్చినా సెక్టోరల్, ఏఆర్వో, ఆర్వోల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం



మాట్లాడుతున్న కె.ఎల్.ప్రసాద్

శ్రీకాకుళం అర్బన్: అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'మే డే' సందర్భంగా శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపో మేనేజర్లు కె.ఆర్.ఎస్.శర్మ, పి.మల్లికార్జునరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో అఖిలగాండ్ల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.ఎల్.ప్రసాద్, జనరల్ సెక్రటరీ దాసరి జ్ఞానమూర్తి, డైరెక్టర్ ఈశ్వరరావు, కన్వీనర్ రమణమూర్తి, పూర్వ అధ్యక్షుడు ఐ.భాస్కరరావు, నగర సంఘం అధ్యక్షుడు ఐ.వి.రామన్న, కామేశ్వరరావు, ఐ.సత్తిబాబు, ఆర్.సూర్యానారాయణ, జి.ఆనంద్, ప్రసాద్, సాయిరాజ్, వెంకట అప్పారావు, జగన్నాథం, ఐ.శ్రీనివాస్ రావు, పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అమ్మఒడి చల్లగా..!





బుధవారం శ్రీకాకుళంలోని హయాతినగరంలో ధర్మాన ప్రసాదరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా జగనన్న అమ్మఒడి పోస్టర్‌తో ఓ చిన్నారి





అమ్మఒడి పథకంతో ఆనందంగా చదువుకుంటున్న విద్యార్థులు

సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	జమ చేసిన మొత్తం
2019-20	2,39,902 (38 మండలాలు)	రూ.359.85 కోట్లు
2020-21	2,39,692 (38 మండలాలలు)	రూ.359.54 కోట్లు
2021-22	1,95,358 (30 మండలాలు)	రూ.293.37 కోట్లు
2022-23	1,90,500 30 (మండలాలు)	రూ. 285.75 కోట్లు

కొత్తూరు:

చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే మహోన్నత ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేశారు. 2020 జనవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద పిల్లలు, డ్రాపౌట్స్ పాఠశాలల్లో చేరి చదువుల కల సాకారం చేసుకున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేశారు. బడికి, కళాశాలలకు పిల్లలను పంపించిన తల్లుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఏడాదికి రూ.15 వేలు చొప్పున జమ చేశారు. జిల్లాలో నాలుగు విడతల్లో 8,65,452 మంది పిల్లల తల్లుల ఖాతాలకు రూ.1298.81 కోట్లు జమ చేసి ఆసరాగా నిలిచారు. ఈ పథకం ద్వారా బడుల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగినట్లు ఉపాధ్యాయులు, అధికారులు చెబుతున్నారు.

చదువుకు సాయం..



నాకు ఇద్దరు పిల్లలు. మూడో తరగతి చదువుతున్న కుమార్తె నవ్యశ్రీకి అమ్మఒడి పథకం వర్తించడంతో చదువుకు అవసరమైన పుస్తకాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తున్నాను.

– చింతాడ లక్ష్మి, విద్యార్థిని తల్లి, గులివిందలపేట, కొత్తూరు మండలం

భారం తప్పింది..



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చెల్లించే స్థోమత లేని వారికి జగనన్న అమ్మఒడి పథకం ఆసరాగా నిలుస్తోంది. నా చిన్నకుమారుడు గణచంద్రశేఖర్‌నాయుడుకు పథకం వర్తించడంతో ఆర్థిక భారం తప్పింది.

– పి.వనతి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

ఆనందంగా ఉంది..



చదువులు భారంగా మారిన పరిస్థితిలో జగనన్న అమ్మఒడి పథకం నా పిల్లలకు వర్తించడం ఆనందంగా ఉంది. చదువుకు అవసరమైన వస్తువులు కొనడానికి, ఇతర అవసరాలకు ఈ సాయం పనికొస్తోంది.

– సేపాన నీలవేణి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

సంక్షేమాభివృద్ధికి ఓటేయండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్



ఎచ్చెర్ల: కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: దేవరాపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న గొర్లె పరిమళ, పిన్నింటి రజని



జి.సిగడాం: నిద్దాం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలన, అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని బంటుపల్లిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూటకపు హామీలతో, రెచ్చగొట్టే వైఖరితో కూటమి అభ్యర్థులు అధికారంలోని రావాలని చూస్తున్నారని, అటువంటి వారికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో బంటుపల్లి మాజీ సర్పంచ్ పాశపు ముకుంద, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పైడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎచ్చెర్ల మండలానికి వచ్చిన ఎమ్మెల్యే అరిణాంఅక్కివలసలోని శ్యాంపిస్టన్స్ కార్మికులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.

జి.సిగడాం: మండలంలోని మధుపాం, నిద్దాం, డీఆర్‌వలస, ముషినివలస, బాతువ గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మధుపాం, నిద్దాం గ్రామాల్లో వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, మాజీ సర్పంచ్ నల్లి తవిటినాయుడు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కిరణ్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మీసాల రాంబాబు, ముగ్గు శ్రీనివాసరావు, ఏర్నేన శ్రీనివాసరావు, రమణ, లక్ష్మణరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించాలని ఎమ్మెల్యే కిరణ్ సతీమణి, మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజిని కోరారు. దేవరాపల్లి, కమ్మసిగడాం, జె.ఆర్.పురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కిరణ్, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గురాన మానస, దేవరాపల్లి, జె.ఆర్.పురం సర్పంచులు మీసాల శ్రీనివాసరావు, బవిరి రమణ, ఎంపీటీసీ పచ్చిగుళ్ల సాయిరాం, నాయకులు దన్నాన సీతారం, పిన్నింటి సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ ప్రారంభం



పింఛన్ అందిస్తున్న కమిషనర్ తమీమ్ అన్సారియా



24వ వార్డులో దివ్యాంగుడు ఈశ్వరరావుకు పింఛన్ అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి ఈశ్వర్

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): కార్పొరేషన్ పరిధిలో బుధవారం ఇంటి నుంచి కదల్లేని వృద్ధులు, దివ్యాంగులకు సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. వాంబేకాలనీ, పాత్రునివలస తదితర కాలనీల్లో పింఛన్ల పంపిణీనకి కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా పర్యవేక్షించి స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో టీపీఓ ఉమామహేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల మండలంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో 28 గ్రామ సచివాలయాల పరిధిలో 14348 మందికి సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. దివ్యాంగులు, మంచం నుంచి కదల్లేని పరిస్థితిలో ఉన్న వృద్ధులకు ఇళ్లకు సచివాలయ సిబ్బంది వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్నారు. మిగతా వారికి ఆధార్ ఆధారంగా రిజస్టరైన బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. ఈ మేరకు లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది సమాచారం అందించారు.

4న 'నర్తన శాల' పద్యనాటక ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్: రంగస్థల కళాకారుల నెలవారీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 4న 'నర్తన శాల' పద్యనాటక ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు చిట్టి వెంకటరావు, ఎల్.రామలింగస్వామి, రామచంద్రదేవ్, పట్నాల నర్సింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుబ్బరాజు కళాపరిషత్(తిరుపతి) ఆధ్వర్యంలో ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షుడు కోనేటి సుబ్బరాజును సత్కరిస్తామని తెలిపారు.

కార్మికులకు తువ్వాళ్లు వితరణ



తువ్వాళ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న సీఐ అవతారం, లయన్స్‌క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: శ్రామికులు లేకుంటే దేశాభివృద్ధి లేనట్లేనని ట్రాఫిక్ సీఐ ఎం.అవతారం అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీకాకుళం ఎన్జీవో కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ ఆధ్వర్యంలో 200 మంది కార్మికులకు తువ్వాళ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ బాదాన దేవభూషణరావు, సెక్రటరీ టి.రాంగోపాల్, సభ్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, బి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన



కొప్ప మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

రణస్థలం: కొప్ప మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల జనరల్ పరిశీలకులు తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రాహెల్లా(ఐఎఎస్) బుధవారం పరిశీలించారు. మండలంలోని కొప్ప పంచాయతీలోని 181, 182 మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. వీవీప్యాట్‌లు, ఈఎంఎంల పనితీరుపై పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అన్నీ రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరుగుదొడ్లు, తాగునీరు, వృద్ధులకు ర్యాంపు, విద్యుత్ సరఫరాపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో ఎస్.వి.లక్ష్మణమూర్తి, ఈఆర్వో ఎల్.రామారావు, బీఎల్వోలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి ఇలాఖాలో..

ధర్మానకు జేజేలు



శ్రీకాకుళం రూరల్: కిష్టప్పపేటలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- కిష్టప్పపేటలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఘన స్వాగతం
- వైఎస్సార్‌సీపీలో చేరిన గొండు శంకర్ బంధువులు
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



శ్రీకాకుళం రూరల్: కిష్టప్పపేటలో ధర్మాన ర్యాలీగాలో పాల్గొన్న గ్రామస్తులు

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గొండు శంకర్ స్వగ్రామం కిష్టప్పపేటలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు గ్రామస్తులు జేజేలు కొట్టారు. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ధర్మానకు ఘన స్వాగతం పలికి ర్యాలీగా ముందుకు సాగారు. మండల పరిధిలోని కిష్టప్పపేటలో బుధవారం రాత్రి మంత్రి ధర్మాన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక పార్టీ నాయకులు బాణ నర్సింగరావు, గుండ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా ధర్మానకు హారతులిచ్చి తిలకం దిద్ది ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని చెప్పారు. టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ బంధువులైన గొండు తేజ, గొండు ప్రసాద్, గొండు సన్యాసిరావులు ధర్మాన సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ధర్మాన మాట్లాడుతూ టీడీపీ నాయకుల బూటకపు హామీలు నమ్మవద్దన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో మధ్యవర్తిత్వం లేకుండా అర్హులకు నేరుగా పథకాలు అందాయని చెప్పారు. చంద్రబాబు చేసిన అవినీతి, దోపిడీ వల్లే రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. ఈ జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, రామ్మోహన్‌నాయుడు, కూన రవికుమార్ తెలుగుదేశం పాలనలో ఒక్క ప్రాజెక్టు అయినా ఇక్కడికి తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాకే జిల్లా అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): చంద్రబాబు ఉత్తరాంధ్రులను నిలువునా ముంచేశాడని, అడుగడుగునా ద్రోహం చేశాడని, ఈ ప్రాంత వాసుల ప్రయోజనాలను పట్టించుకోని బాబుకు తగిన బుద్ధి చెప్పాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో హయాతినగర్‌లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ బూటకపు మ్యానిఫెస్టోతో చంద్రబాబు మోసగించేందుకు వస్తున్నాడని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వైఎస్సార్ సీపీనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చీమల తారకేష్‌యాదవ్, ఆలబోయిన అప్పన్నయాదవ్, చిన్ని జగదీష్, ఆకుల మోహన్, శంకర్, దువ్వ రవి, మోహన్‌కృష్ణ, మన్యాల భవాని, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు ఎం.వి.పద్మావతి, సాధు వైకుంఠరావు, గద్దిబోయిన గురునాధయాదవ్, కృష్ణయాదవ్, సీపాన రామారావు, కామేశ్వరి, తేజ, దుక్క గన్నిరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జరిగిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువా వేసి మంత్రి ధర్మాన పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కిల్లంశెట్టి అరుణకుమార్ గుప్తా, ఉట్ల శ్రీను, పందిరి ధనుంజయరెడ్డి, ఆగూరు ఉమామహేశ్వరరావు, బరాటం సంతోష్‌కుమార్, శిల్లా వైకుంఠరావు, అలపాన రాముకెడ్డి, కాగితాల చలపతిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, ఎం.వి.పద్మావతి, ఎం.వి.స్వరూప్, సాధు వైకుంఠరావు, సుంకరి కృష్ణ, అంధవరపు కొండబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలంలోని వాకలవలస, రాగోలు, రాయిపాడు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేలు చేసిన ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

శ్రీకాకుళం రూరల్: కిష్టప్పపేటలో ధర్మాన ప్రసాదరావు సతీమణి గజలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు.



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న హయాతినగర్ మహిళలు, అభిమానులు



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: కిష్టప్పపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి

మేడే స్ఫూర్తితో హక్కుల సాధన ఉద్యమం



పైడిభీమవరంలో ర్యాలీగా వెళ్తున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు

రణస్థలం/ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల/శ్రీకాకుళం అర్బన్: మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు కార్మికవర్గానికి పిలుపు నిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతం, రణస్థలంలో మేడే జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. శ్రీకాకుళంలోని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, పెన్షనర్లు, క్యాజువల్, కాంట్రాక్ట్ వర్కర్స్ అంతా 'మే డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎచ్చెర్ల మండలం అరిణాం అక్కివలసలోని నాగార్జున అగ్రికెం పరిశ్రమ ఆవరణ, శ్యాంక్రగ్ పిస్టన్ పరిశ్రమ ఆవరణలో మేడే వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు.